క్లుప్తంగా

ఘనంగా ఎల్లమ్మ జాతర



ప్రత్యేక అలంకారంలో ఎల్లమ్మ

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని బూడిదగుంటపల్లి గ్రామంలో గురువారం ఎల్లమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి క్షీరాభిషేకం కలశపూజ, నవగ్రహ పూజలు జరిపారు. చుట్టుపక్కల ప్రాంతాల వారు అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. రాత్రి వేళలో కోలాటం నృత్య ప్రదర్శనలు అలరించాయి. అనంతరం పురవీధులలో అమ్మవారిని ఊరేగింపు చేశారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

నందలూరు(రాజంపేట) : మండలంలోని పాటూరు వడ్డిపల్లె గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారామచంద్రస్వామి విగ్రహప్రతిష్టను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ఖాదర్‌బాషా, గుండు మల్లికార్జునరెడ్డి, కసిరెడ్డి నరసింహారెడ్డి, సానిపాయి జీవీవెంకటరమణ, ఆనాల మధుయాదవ్, రాజు, కళ్యాణ్‌రెడ్డి, శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు ప్రభుత్వ రథసారథులు



వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి

వీరబల్లె (రాయచోటి టౌన్) : వలంటీర్లు ప్రభుత్వ రథసారథులని వీరబల్లె ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి అన్నారు. బుధవారం వలంటీర్లకు సన్మాన కార్యక్రమంలో భాగంగా గుర్రప్పగారిపల్లె, ఓదివీడు, మట్లి గ్రామాలలో వలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వలంటీర్లు నేరుగా లబ్ధిదారులకు అందించారని చెప్పారు. అందుకే మిమ్మల్ని జగన్ మోహన్‌రెడ్డి గుర్తుంచుకొని ఇలా సన్మానిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విజయలక్ష్మి, శంకరమ్మ, నాగార్జునాచారి, ఎంపీడీఓ మల్లీశ్వరి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వరయ్య, సుబ్బరామరాజు, ఓదివీడు మహబూబ్ బాషా, అన్సర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ హోంగార్డుకు ఆర్థికసాయం



చెక్కును అందజేస్తున్న జిల్లా ఎస్పీ గంగాధర్ రావు

రాయచోటి : విధి నిర్వహణలో భాగంగా ప్రమాదానికి గురైన హోంగార్డు ఆర్.మధుకర్ రెడ్డికి రూ. 30వేలు ఆర్థిక సాయాన్ని ఎస్పీ ఆర్. గంగాధర్ రావు చేతులమీదుగా అందజేశారు. బుధవారం రాయచోటిలోని ఎస్పీ కార్యాలయంలో హోంగార్డుకు ఈ చెక్కును ఎస్పీ అందజే శారు. మదనపల్లె హోంగార్డ్స్ యూనిట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ముదివేడు పోలీస్ స్టేషన్‌లో డ్యూటీ నిమిత్తం కురబలకోటకు వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ ఢీ కొని కుడికాలు దెబ్బతింది. సంఘటన తెలుసుకున్న ఎస్పీ స్పందించి ఆ ర్థిక సహాయాన్ని వచ్చేలా చేశారు. కార్యక్రమంలో ఏఆర్‌డీ ఎస్పీ పి.మహబూబ్ బాషా, ఆర్ఐ జావిద్, మదనపల్లె సబ్ డివిజన్ హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ ఎం.రెడ్డి నాయక్‌లు పాల్గొన్నారు.

గాలివానకు పండ్లతోటలు ధ్వంసం

ఓబులవారిపల్లె : మండలంలోని యల్లాయపల్లి పంచాయతీ, బోటుమీదపల్లి పంచాయతీలోని పరిసర గ్రామాలలో బుధవారం సాయంత్రం వీచిన గాలులకు, వడగళ్ల వర్షానికి దాదాపు 100 ఎకరాలు బొప్పాయి, 100 ఎకరాల అరటి తోటలు ధ్వంసం కాగా మామిడి కాయలు నేలరాలాయి. సాయంత్రం ఒక్కసారిగా ఈదురు గాలులు బలంగా వీచడంతో తీవ్రంగా పంటనష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హామీలు నేరవేర్చాం.. ఆదర్శంగా నిలిచాం

- అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా జగనన్న పాలన
- గడప గడపకు మనప్రభుత్వంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



వృద్ధులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి టౌన్: వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా, ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం 6గంటలకే ఆయన మాసాపేట– 1 సచివాలయం పరిధిలోని 1, 2 వార్డులలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్డివారిపల్లె, కావలివాండ్లపల్లె, ఆవుల వాండ్లపల్లెల్లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి ప్రతి గడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ, సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని ఆరాతీస్తూ, వారి సమస్యలు తెలుసుకొని, వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పరిపాలన చేస్తోందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

దళితుల మనోభావాలు దెబ్బతీసిన చంద్రబాబు

దళితులలో ఎవరు పుట్టాలని కోరుకుంటారంటూ మాట్లాడటం ద్వారా మాజీ సీఎం చంద్రబాబు తమ మనోభావాలను దెబ్బతీశారని ఆవులవాండ్లపల్లెకు చెందిన దళితులు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట వాపోయారు. దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నది ఒక్క జగన్ ప్రభుత్వమే అన్నారు. ప్రజల కోరిక మేరకు త్వరలో ఆవులవాండ్లపల్లె నుంచి వీరబల్లి రోడ్డు వరకు త్వరలోనే సిమెంటు రోడ్డును నిర్మిస్తామంటూ శ్రీకాంత్‌రెడ్డి ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం రెడ్డివారిపల్లెలో రూ.56 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన నాడు – నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, ఏపీఐఐసీ సభ్యుడు శ్రీనివాసులురెడ్డి, స్థానిక నేతలు అయ్యవారురెడ్డి, సుగవాసి శ్యామ్‌కుమార్, ఈశ్వర్ ప్రసాద్, జీఎండి ఇమ్రాన్, జీఎండి ఇర్షాద్, వైఎస్ఆర్‌సిపి నేతలు హబీబుల్లాఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, కొలిమి చాన్‌బాషా, తిరుపాల్ నాయుడు, దేవేంద్ర, అల్తాఫ్, ఆసిఫ్అలీఖాన్, నరసింహారెడ్డి, ఫయాజ్ అహమ్మద్, మురికినాటి వెంకట్రామిరెడ్డి, జానం రవీంద్ర, ఆనంద్‌రెడ్డి, గువ్వల బుజ్జిబాబు, కొత్తిమీర ప్రసాద్, హజరత్ ఖాదర్‌వలీ, గగ్గుటూరి ఇబ్రహీం పాల్గొన్నారు.

సుందరమైన పట్టణం కోసం పార్కుల ఏర్పాటు

రాయచోటి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో భాగంగా పార్కులను ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోకి కొత్తపేట రామాపురంలో ఉన్న డైట్ హాస్టల్ ప్రాంగణంలో నిర్మాణంలో చిన్నపిల్లల పార్కు పనులను ఆయన మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలతో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహాసంఘం జిల్లా కమిటీ సభ్యుడు దిన్నెపాటి రవిరాజు, మున్సిపల్ ఏఈ వెంకటక్రిష్టారెడ్డి, ఆర్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

ఆదర్శంగా ఎన్‌జీఓ కాలనీని తీర్చిదిద్దుతాం

ఆదర్శకాలనీగా ఎన్‌జీఓ కాలనీని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీలో రూ.32 లక్షల నిధులతో పూర్తయిన సిమెంటు రోడ్డు, కాలువ, పైపులైన్ పనులను శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ బాషా, కమిషనర్ గంగాప్రసాద్, మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ జయపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కొలిమి చాన్‌బాషా, నరసింహారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు హబీబుల్లాఖాన్, జయరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, మాధవరం రమేష్ రెడ్డి, గంగిరెడ్డి, నానిబార్ సిద్దారెడ్డి, నాగేంద్ర, రమణ తదితరులు పాల్గొన్నారు.

సేవకు ప్రతిరూపం వలంటీర్లు

రాయచోటి టౌన్ : జగన్ పాలనలో అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి రూరల్ పరిధిలోని పలు గ్రామాలలో ఎంపీడీఓ మల్‌రెడ్డి అధ్యక్షతన వలంటీర్లకు పురస్కారాల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వలంటీర్లకు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. టీడీపీ హయాంలో చెప్పుకోవడానికి శాశ్వత అభివృద్ధి పథకం ఉందా అని శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. సేవకు ప్రతి రూపం వలంటీర్లని ఆయన అన్నారు. వలంటీర్లు మరింత బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు రెడ్డి, మండల బీసీ నాయకులు పల్లపు రమేష్, మదనపల్లె పరిశీలకులు హబీబ్‌ఖాన్, వైఎస్ ఎంపీపీ జయపాల్‌రెడ్డి, ఏపీఐసీసీ డైరెక్టర్ ఆర్. శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుపాల్ నాయుడు, కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు చిట్లూరులో గడప గడపకు కార్యక్రమం

రామాపురం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి మండలంలోని చిట్లూరు గ్రామ పంచాయతీలో ఉదయం 6 గంటల నుంచి చెరువుముందురపల్లె, మజ్జిగవాండ్లపల్లె, చెనిక్కాయపల్లె, దళితవాడ, రాఘవరెడ్డిగారిపల్లె, నారాయణరెడ్డిపల్లె, చిట్లూరు కస్బా, మునలరెడ్డిగారిపల్లెలో.. శనివారం పక్కీరుపల్లె, పాలన్నగారిపల్లె, ఏకిలపల్లెలో రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పర్యటిస్తున్నట్టు ఎంపీడీఓ హైదర్‌వలి బుధవారం ఒక ప్రటకనలో తెలిపారు. అధికారులు, ఆయా గ్రామ సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని తెలియజేశారు.

రిలే దీక్షను జయప్రదం చేయండి

రాయచోటి టౌన్ : కలెక్టరేట్ ఎదుట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఉపాధ్యాయ, పెన్షనర్స్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, కంటింజెంట్ ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీజీఈఏ తాలూకా అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి సుజిత్, ఉపాధ్యక్షులు పుల్లం రాజు, శ్రీనివాసుల నాయక్, సంయుక్త కార్యదర్శి హరిప్రసాద్, పుష్పరాజులు పిలుపునిచ్చారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టే రిలే దీక్షలో పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రూ.30 కోట్లతో రాజంపేటలో పైపులైన్ల పనులు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి

రాజంపేట టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమృత్ 2.0 పథకం ద్వారా రాజంపేట మున్సిపాలిటీకి కేటాయించిన రూ.30.12 కోట్లతో మున్సిపాలిటీలోని 29 వార్డుల్లో కొత్త పైపులైన్లను ఏర్పాటు చేయనున్నట్టు మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో బుధవారం చైర్మన్ విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలోని అనేక ప్రాంతాల్లో దాదాపు 22 ఏళ్ల క్రితం తన తండ్రి దివంగత పోలా వెంకటరెడ్డి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో వేసిన పైపులైన్లే ఇప్పటికీ ఉన్నాయన్నారు. పాత పైపులైన్లు ఉండటం వల్ల సమస్యలు తలెత్తున్నాయని, అందువల్ల ఒకటి, రెండు రోజులు నీటి సరఫరా నిలిచిపోతున్న కారణంగా ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. అయితే మున్సిపాలిటీకి కేటాయించిన నిధులతో కొత్తపైపులైన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీంతో ప్రజలకు మెరుగైన నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. డీటైల్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను ఇప్పటికే కోరామన్నారు. మరో వారం రోజుల్లో మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ నిధులతో చేపట్టే పనుల సంబంధించిన బిల్లును తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్టు తెలిపారు. నిధులు కేటాయించినందుకు ప్రధాని నరేంద్రమోడీ, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు, ఇందుకు కృషి చేసిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ప్రజా ఆరోగ్యశాఖ ఎస్ఈ శ్రీనాథ్‌రెడ్డిలకు ఈ సందర్భంగా చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా రోడ్ల విస్తరణ జరగాలన్నారు. రోడ్ల విస్తరణ జరిగితే పట్టణానికి సిటీ తరహా వాతవరణం తీసుకురావడానికి వీలవుతుందని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ కోసం రూ.51 కోట్ల మంజూరునకు ప్రతిపాదనలు పంపామని, నిధుల కేటాయింపునకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్లు సూరి, న్యామతుల్లా తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ



పాత్రికేయులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా

ఒంటిమిట్ట (సిద్దవటం): మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి 27 మంది జర్నలిస్టులకు బుధవారం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సహకారంతో జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. మొదటగా దేవుళ్ల చిత్రపటాల వద్ద ఇండ్ల పట్టాలను ఉంచి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. తహసీల్దారు శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్నకాలనీలో జర్నలిస్టులకు ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. హౌసింగ్‌ను కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గెడ్డం జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, పాత్రికేయులు తదిరతరులు పాల్గొన్నారు.

చైల్డ్ హెల్త్ రీజనల్ డైరెక్టర్‌ను కలిసిన వైద్యాధికారులు



ఆర్‌డీ అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న వైద్యాధికారులు

రాజంపేట : రాష్ట్ర మెటర్నల్ అండ్ చెల్డ్ హెల్త్ రీజనల్ డైరక్టరు అనిల్‌కుమార్‌ను బుధవారం రాజంపేట డివిజన్ వైద్యాధికారుల బృందం కలిసింది. బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజంపేట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సీహెచ్‌కృష్ణ, రైల్వేకోడూరు నోడల్ ఆఫీసర్ డా.సానే శేఖర్, ఎంపీహెచ్‌ఓ అండ్ సీహెచ్‌ఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి పిచ్చయ్య, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాజంపేట తాలుకా అధ్యక్షుడు సిద్ధిరామయ్య, టీబీ సూపర్‌వైజర్ జయప్రకాశ్ తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట డివిజన్ పరిధిలోని శాఖపరమైన అంశాలు, సమస్యలను ఆర్‌డీ దృష్టికి తీసుకెళ్లారు.

ఏపీపీటీడీఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జీవీ నరసయ్య



రాజంపేట : ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ జీవీ నరసయ్య ఏకగ్రీవంగా బుధవారం ఎన్నికయ్యారు. నందలూరు మండలంలో నాగిరెడ్డిపల్లె అర్బన్‌లోని గాంధీనగర్(తోటపాళెం)కు జీవీ నరసయ్య విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా పనిచేశారు. ఆర్టీసీలో చేరిన తర్వాత ఎంప్లాయిస్ యూనియన్ తరపున డిపో, జిల్లా, రీజనల్ స్థాయిలలో కార్మిక సంఘంలో అనేక హోదాలలో పదవులను చేపట్టారు. మొన్నటి వరకు స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాల చేశారు. రాజంపేట డిపోలో ఈయూ బలోపేతానికి తన వంతుగా కృషి చేశారు. విజయవాడలో జరిగిన ఈయూ మహాసభలో జీవీ నరసయ్యను యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఎన్నిక పట్ల ఏపీపీటీడీ ఈయూ నేతలు మోడపోతుల రమణయ్య, చల్లా వెంకటేశ్వర్లు తోపాటు పలువురు ఆర్టీసీ కార్మిక నాయకులు, నందలూరు, రాజంపేట వైఎస్సార్‌సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

భర్త కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు



లక్ష్మీపతి

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని కోనంపేటలో నివాసం ఉంటున్న లక్ష్మీపతి అనే వ్యక్తి కనిపించడంలేదని ఆయన భార్య లక్ష్మి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. లక్ష్మీపతి కర్ణాటక రాష్ట్రం బాగేపల్లికి చెందిన వ్యక్తి అని బతుకుదెరువు కోసం కోనంపేటలో 7 సంవత్సరాలుగా నివాసం ఉంటూ, రాళ్ళు కొట్టుకుంటూ జీవించేవాడని, తాగుడుకు బానిసకావడంతో ఎక్కువగా అప్పులు చేశాడని, ఒత్తిడి తట్టుకోలేక ఈనెల 22వ తేదీ నుంచి ఇంటికి రాలేదని, ఆదేరోజు చింతకుంటపల్లికి చెందిన అనీల్ అనే వ్యక్తి నుంచి షర్టు తీసుకొని వెళ్లిపోయాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక భరోసానిస్తూ.. మనోధైర్యం కల్పిస్తూ

- సంక్షేమ పథకాలలో మహిళలకే అగ్రతాంబులం
- గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వవిప్ కొరముట్ల, స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డిలు



సంక్షేమ బావుటాను అందిస్తున్న కొరముట్ల, అజయ్‌రెడ్డి



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

పెనగలూరు : ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే జగనన్న ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం ఎగువ సిద్దవరం, తిరుమలరాజుపేటలలో మండుటెండను సైతం లెక్క చేయకుండా ఎమ్మెల్యే, స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్‌లు గడప గడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటు అధికారులు, అటు వైఎస్సార్‌సీపీ నాయకులను వెంటబెట్టుకొని ఇంటింటికి తిరిగారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొరముట్ల, అజయ్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పార్టీలకతీతంగా జగనన్న సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వారన్నారు. అమ్మఒడి, ఆసరా, వైఎస్సార్ బీమా, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజలకు ఆర్థికంగా భరోసా ఇస్తూ మనోధైర్యాన్ని కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. తిరుమలరాజుపేట విద్యుత్ తీగల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకు వివరించడంతో వెంటనే విద్యుత్ అధికారులను పిలిపించి ఆరు గంటల లోపు విద్యుత్ లైన్లను సరిచేశారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఏఈ షఫీ వెంటనే స్పందించి ఇతర గ్రామాల నుంచి సిబ్బందిని పిలిపించి విద్యుత్ లైన్లను మార్పించారు. అలాగే శ్మశానానికి తమకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని తిరుమలరాజుపేట దళితులు తెలపడంతో వెంటనే తహసీల్దార్ శ్రీధర్ రావుతో వారు చర్చించి వారం లోపు శ్మశానానికి స్థలాన్ని చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి అనేక పథకాలు అందజేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేతా చక్రపాణి, యువనాయడుకు కాకతీయ వెంకటేశ్వర రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఉదయగిరి సుబ్బరాయుడు, వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షుడు లేబాకు శ్రీనివాసులురెడ్డి, తహసీల్దార్ శ్రీధర్ రావు, ఎంపీడీఓ వరప్రసాద్, ఏఓ పద్మభూషన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్ సిపి నాయకులు శంకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, బండి సానారెడ్డి, నాగసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మల్లికార్జున, లాడెన్, చెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన ప్రతి రైతుకు అండగా ఉంటాం

పుల్లంపేట : ఆకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకొని అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం రాత్రి వీచిన గాలులకు మండల వ్యాప్తంగా దాదాపు 420 ఎకరాలలో పలు పంటలు నేలమట్టం కాగా రూ. 10 కోట్లు నష్టం వాటిల్లినట్లు ఉద్యాన అధికారి సురేష్ తెలిపారు. బుధవారం నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే కొరముట్ల, నియోజకవర్గ సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, అగ్రికల్చర్ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మండల పరిధిలోని అనంతసముద్రం, పుత్తనవారిపల్లి, అగ్రహారం, సాధువారిపల్లి, గారాలమడుగు, పుల్లారెడ్డిపల్లి, సిద్దావాండ్లపల్లి తదితర గ్రామాలలో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధైర్యపడరాదని, నష్టపరిహారం విషయమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి తెలియజేసి నష్టపరిహారం మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. ఆరుగాలం కష్టించి పంటలు సాగుచేసిన రైతులపై ప్రకృతి కన్నెర్ర చేయడం దురదృష్టమన్నారు. అందరికీ న్యాయం చేస్తామని రైతులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి గుంటిమడుగు సుధాకర్ రాజు, మల్లికార్జున రెడ్డి, అగ్రికల్చర్ అధికారి కృష్ణచైతన్య, నాగాపిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణం పరిష్కరించాలి

చిట్వేలి : సభ్యులు సభా దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణం పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. చిట్వేలి ఎంపీపీ టంగుటూరి చంద్ర అధ్యక్షతన బుధవారం ఎంపీపీ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మండల సమస్యలను పరిష్కరించడంతోపాటు పూర్తయిన గ్రామ సచివాలయాలను జూన్ మొదటి వారంలో ప్రారంభిస్తామన్నారు. రెవెన్యూ, విద్యుత్, మంచి నీరు, ఉపాధిహామీ తదితర 17 శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎటీపీ మోహన్ రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు అన్సర్ బాషా, అజయ్ రెడ్డి, సుధాకర్ రాజు, ఎంపీడీఓ మోహన్, తహసీల్దార్ మురళీకృష్ణ, ఈఓపీఆర్డీ రమణ, ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, అధికారులు, గిరిధర్, సుధాకర్, వెంకటాచలపతి, చంద్రకళ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

సిద్దవటం : మండలంలోని నేకనాపురం గ్రామానికి చెందిన ముగ్గురు పేకాట రాయుళ్లను బుధవారం సాయంత్రం అరెస్టు చేసినట్టు ఎస్ఐ తులసీ నాగప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం సిద్దవటం మండలంలోని నేకనాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై తన సిబ్బందితో వెళ్లి దాడులు చేసి ముగ్గురి పేకాట రాయుళ్లను అరెస్టు చేశామన్నారు. పేక ముక్కలలోపాటు రూ.1.020 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరచనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

రాయచోటి టౌన్ : ఇంటర్మీడియట్‌లో మెరుగైన మార్కులను సాధించిన విద్యార్థులను రాయచోటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య అభినందించారు. బుధవారం ఆయన కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బైపీసీ విభాగంలో నూర్ అనే విద్యార్థిని 948 మార్కులు, సీఈసీ విభాగంలో హిమబిందు 915 మార్కులు, హెచ్ఈసీ విభాగంలో యశోద 917 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం హెచ్ఈసీ విభాగంలో 480 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు.

ముగిసిన మారెమ్మ జాతర

రామసముద్రం: మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీ తిరుమలరెడ్డిపల్లెలో వెలసిన గ్రామదేవత మారెమ్మ జాతర బుధవారం వైభవంగా ముగిసింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులు సమర్పించారు. గ్రామం బంధుమిత్రులతో కిటకిటలాడింది. మంగళవారం రాత్రి అమ్మవారి ప్రతిమను గ్రామంలో ఘనంగా ఊరేగించారు. ఇంటింటా మహిళలు కర్పూర హారతులు అందజేశారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం బెంగళూరు, తమిళనాడు నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ట్రెక్కింగ్ క్యాంప్‌లో పాల్గొనడం గర్వకారణం



ట్రెక్కింగ్ క్యాంప్‌లో ఎన్‌సీసీ కేడెట్లు

పీలేరు రూరల్ : స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్లు నిషార్‌బాషా, రెడ్డివిక్రమ్ ట్రెక్కింగ్ క్యాంప్‌లో పాల్గొనడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం తిరుపతి శేషాచల అడవులలో 29 ఆంధ్ర బెటాలియన్ నేతృత్వంలో వారం రోజుల పాటు అఖిల భారతీయ ట్రెక్కింగ్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. క్యాంప్‌లో తమ కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు ఇద్దరు పాల్గొనడం అభినందనీయమన్నారు. ట్రెక్కింగ్ క్యాంప్‌ను సందర్శించిన అడిషనల్ డైరెక్టర్ జనరల్, మేజర్ జనరల్ పి.ఎస్ సెహ్రావాత్, గ్రూప్ కమాండర్ కల్నల్ యోగేష్ దుంగారికోటిల నుంచి ఎన్‌సీసీ కేడెట్లకు అభినందనలు లభించాయని తెలిపారు. ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణయ్య పాల్గొన్నారు.

నూతన పరిశోధనలపై దృష్టి సారించాలి



మిట్స్ జాతీయ సమ్మిట్‌లో జ్యోతి వెలిగిస్తున్న అతిథులు

కురబలకోట: రక్షణ రంగంలో దేశానికి ఉపయోగపడే పరిశోధనలపై విద్యార్థులు దృష్టి సారించాలని బెంగళూరు ఎఫ్‌సీఎంటీఐ శాస్త్రవేత్త డాక్టర్ షణ్ముగరాజు సూచించారు. అంగళ్లు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ డిఫెన్స్ సెక్టార్‌పై ఐదు రోజుల పాటు జాతీయ స్థాయిలో జరిగే సమ్మిట్ బుధవారం నుంచి ప్రారంభమైంది. దేశ నలుమూలల నుంచి పరిశోధకులు, విద్యార్థులు, అధ్యాపకులు, డిఫెన్స్ రంగ మేధావులు పాల్గొన్న సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. దేశ రక్షణ రంగం పటిష్టంగా ఉందన్నారు. చెన్నై డీఆర్‌డీఓ డిఫెన్స్ శాస్త్రవేత్త డాక్టర్ కె. రవిచంద్రన్ మాట్లాడుతూ డిఫెన్స్ రంగంలో 70 వేల కోట్లు విలువ చేసే 390 ప్రాజెక్టులు డీఆర్‌డీఓలో ఉన్నాయన్నారు. ఇతర దేశాలకు డిఫెన్స్ ఆయుధాలను మనమే సరపరా చేయవచ్చన్నారు. నానో మెటిరియల్స్, కంపోజిట్ మెటీరియల్స్, త్రీడీ ప్రింటింగ్ రంగాల్లో పరిశోధనలు గావించడానికి మంచి అవకాశాలు ఉన్నాయని బెంగళూరు సీఎంటీఐ శాస్త్రవేత్త ఎ. వినోద్ అన్నారు. డిఫెన్స్ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా విరివిగా ఉన్నాయన్నారు.

మదనపల్లె మార్కెట్‌కు 1,021 టన్నుల టమాట

మదనపల్లె : దేశంలో టమాట క్రయవిక్రయాలకు పేరుమోసిన మదనపల్లె మార్కెట్‌కు ఈ ఏడాది సీజన్ ప్రారంభమయ్యాక తొలిసారిగా 1,021 మెట్రిక్‌టన్నుల టమాటాను రైతులు విక్రయాలకు తీసుకువచ్చారు. సరిగ్గా నెలకింద ఏప్రిల్ 24వ తేదీన మార్కెట్‌కు 298 మెట్రిక్‌టన్నుల టమాటా వస్తే...30 రోజుల వ్యవధిలో దాదాపు మూడింతల దిగుబడులు అధికమవడం విశేషం. మే 4వ తేదీ వరకు 500 మెట్రిక్‌టన్నులు వచ్చిన టమాట బుధవారానికి 1,021 మెట్రిక్‌టన్నులకు చేరుకుంది.